క్లుప్తంగా

బ్రహ్మోత్సవాలకు ఘనంగా అంకురార్పణ



ప్రత్యేక అలంకారంలో శివపార్వతులు

చౌడేపల్లె: మండల కేంద్రంలోని పురాతన శ్రీఅభీష్టద మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం గణపతి ప్రార్థన, అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు శ్రీకారం చుట్టారు. తొలుత గజపీఠం, త్రిశూలాలకు అర్చకులు రాజశేఖర దీక్షితులు పూజలు చేశారు. అనంతరం పురవీధుల్లో ఊరేగించారు. ఆలయ అభిముఖంలోని మఠంలో పుట్టమన్నును శాస్త్రోక్తంగా తీసుకొచ్చి యాగశాలలో అంకురార్పణ, కలశ ప్రతిష్ట పూజలు చేశారు. అంతకు ముందు శివపార్వతుల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా ముస్తాబు చేసి పూజలు చేశారు.

వైభవంగా ఆదిశంకరుల జయంతి



విశేష అలంకరణలో ఆదిశంకరాచార్యులు

పుంగనూరు: శ్రీఆది శంకరాచార్యుల జయంతి వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. బ్రాహ్మణ యువజన సంఘం ప్రతినిధులు రాజేష్, మహేష్ ఆధ్వర్యంలో శంకరాచార్యుల విగ్రహానికి అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. స్వామివారి ఆలయంలో బ్రాహ్మణ మహిళలు పారాయణం నిర్వహించారు. ఆదిశంకరాచార్యుల ఆశయాలను నేరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా ప్రసాద వినియోగం చేశారు. బ్రాహ్మణ ప్రతినిధులు రామ్మూర్తి, అశ్వర్థ, పవన్, కార్తీక్, వినోద్, హర్ష, సుజాతమ్మ, వనజ పాల్గొన్నారు.

భూసార పరీక్షలు తప్పనిసరి



సదుం: అవగాహన కల్పిస్తున్న అధికారులు

సదుం: రైతులు భూసార పరీక్షలు చేయించుకుని, వాటి ఆధారంగా పంటలు, ఎరువులు వేయాలని కేవీకే శాస్త్రవేత్తలు డాక్టరు శ్రీనివాసులు, సుధారాణి తెలిపారు. స్థానిక సీఎల్ఆర్‌సీ భవనంలో ఉద్యానవన పంటల సాగుపై ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం, వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో మామిడి, టమాట సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. పండ్లు, కూరగాయల సాగులో ఎక్కువగా పురుగు మందులు వినియోగంతో జరిగే అనర్థాలను, ఆహార పదార్థాల కల్తీని తెలియజేశారు. వాటర్‌షెడ్ పీడీ శోభారాణి పాల్గొన్నారు.

అట్టహాసంగా దుర్యోధన వధ



దుర్యోధనుని వధ ఘట్టం

పలమనేరు: మండలంలోని టి.వడ్డూరు గ్రామంలోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయం వద్ద జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా మంగళవారం దుర్యోధనవధ ఘట్టం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల పలు గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేశారు.

ప్రాథమిక విద్య తొలిమెట్టు



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ యువరాజు

వి.కోట : విద్యార్థులకు ప్రాథమిక విద్యే తొలిమెట్టు అని, క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎంపీపీ యువరాజు సూచించారు. మంగళవారం మండలంలోని చింతమాకులపల్లె పంచాయతీ కుదవగడ్డ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సాంస్కృతిక కార్య క్రమాలు అలరించాయి. నాయకులు రాధాకృష్ణ గౌడు, వెంకటేగౌడు, నారాయణప్ప పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం

కుప్పం: పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ అధికార్లు సహకారంతో జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు 43 మంది రక్తదానం చేశారు. రక్తదానం వల్ల కలిగే లాభాలను ప్రిన్సిపల్ జగన్నాథ్ రావు వివరించారు.

నియామకం



ఉమామహేష్

పలమనేరు: స్వావలంబి భారత్ అభియాన్ జిల్లా కన్వీనర్‌గా ఉమామహేష్ ఎంపికయ్యారు. తిరుపతి విభాగ్ ప్రముఖ్ డాక్టర్ మార్గావి సోమశేఖర్ నుంచి మంగళవారం ఈమేరకు నియామపక పత్రం అందింది. అదే విధంగా సంరక్షక్‌గా పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ నియమితులయ్యారు.

నిరంతరం ప్రజా సేవలోనే..

- సమస్యల పరిష్కారమే ధ్యేయం
- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ



సంక్షేమ బావుటా బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: 'సమస్యల పరిష్కారమే ధ్యేయం .. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజా సేవకే అంకితమైనట్లు' ఎమ్మెల్యే వెంకటేగౌడ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ముదరందొడ్డి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మండల అధికారులు, పంచాయతీ అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నడిపేపల్లె హరిజనవాడ, ఎగువనడిపేపల్లె, దిగువనడిపేపల్లె, చిన్నాగనపల్లె గ్రామాల్లో 788 గృహాలను సందర్శించి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గ్రామాల్లో మహిళలు హారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రజలు తెలిపిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. గతంలో ఏ ఎమ్మెల్యేలు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యేలు నిరంతరం ప్రజాసేవకే అంకితమైనట్లు చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల కనుసన్నల్లో ఆ పార్టీ మద్దతుదారులకే పథకాలు అందాయని, జగనన్న అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కులం, మతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. ప్రజల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై వస్తున్న ఆదరణను చూడలేక టీడీపీ నాయకులు అసత్య ప్రచారాలకు తెరలేపుతునట్లు చెప్పారు. ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాలగురునాథ్, వైస్ ఎంపీపీ లక్ష్మణ్‌రెడ్డి, జేసీఎస్ కిషోర్, సింగిల్‌విండో చైర్మెన్లు గోపిరెడ్డి, శ్రీరాములరెడ్డి, సర్పంచ్ దామోదరం, ఎంపీటీసీ సభ్యులు ఫజిల్లా, రాజరత్నమ్మ, రెస్కో డైరెక్టర్ భూపతి, ఏఎంసీ డైరెక్టర్లు మణి, నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ పంచాయతీ కన్వీనర్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కుల ధ్రువపత్రాలివ్వాలని వినతి



మంత్రి పెద్దిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న కురవ సంఘం నాయకులు

రొంపిచెర్ల: మదాసి మదారి కులస్తులకు ఎస్సీ కుల ధ్రువపత్రాలు ఇవ్వాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని రాష్ట్ర మదాసి మదారి కుల సంఘం ఉపాధ్యక్షుడు జగన్ కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రిని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. మాదాసి, మదారి కురవ కులస్తులను అనంతపురం, చిత్తూరు, కర్నూల్, తిరుపతి జిల్లాల్లో కురవగా పిలుస్తున్నారని, ఎస్సీ కుల జాబితాలో మాదాసి, మదారి కులం ఉన్న తమకు రెవెన్యూ అధికారులు కుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని తెలిపారు. దీనిపై మంత్రి స్పందిస్తూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

పుంగనూరు బైపాస్ రోడ్డుకు మహర్దశ



పుంగనూరులో విస్తరించనున్న ఎంబీటీ రోడ్డు

పుంగనూరు: జమీందారుల పాలన నుంచి ఎలాంటి విస్తరణకు నోచుకోని పుంగనూరు పట్టణ బైపాస్ రోడ్డుకు మహర్దశ కలిగింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనల మేరకు ఎంపీ మిథున్ రెడ్డి రెండు లేన్ల రోడ్డు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి సుమారు రూ.50 కోట్లు మంజూరు చేయించారు. ఆ పనులను చేపట్టేందుకు అనంతపురం ఎస్‌ఈ ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్లు ఆహ్వానిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. మే 5న బిడ్డింగ్ డాక్యుమెంట్లు విడుదల చేయనున్నారు. కాంట్రాక్టర్లు టెండర్లలో పాల్గొనాలని కోరారు. ఇప్పటికే బైపాస్‌రోడ్డు, మినీబైపాస్‌రోడ్డు ఏర్పాటు చేశారు. తాజాగా ఎంబీటీ రోడ్డు విస్తరణ చేపట్టడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాలను దర్శించిన ఎమ్మెల్సీ



కర్లగట్టలో నాయకులతో ఎమ్మెల్సీ భరత్

శాంతిపురం: కర్లగట్టలోని శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి ఆలయాన్ని, దండికుప్పం పంచాయతీలోని చౌడంపల్లెలోని నూతన శ్రీకోదండరామ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్సీ భరత్ మంగళవారం సందర్శించారు. ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద మహాభారత ఉత్సవాల్లో భాగంగా ఉత్తర గోగ్రహణం ఘట్టాన్ని తిలకించారు. చౌడంపల్లె శ్రీకోదండరామ స్వామి ఆలయ కుంభాషేకం అంకురార్పణ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేరళ సాంప్రదాయక వాయిద్యాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొత్త వంగడాలతో అధిక దిగుబడులు



మాట్లాడుతున్న డాక్టర్ మల్లీశ్వరి

పుంగనూరు: రైతులు కొత్త వంగడాలను నాటడం అలవర్చుకుని అధిక దిగుబడులు సాధించాలని కృషి విజ్ఞానకేంద్రం కో–ఆర్డినేటర్ డాక్టర్ మల్లీశ్వరి సూచించారు. మంగళవారం చదళ్ల గ్రామంలో కృషి విజ్ఞానకేంద్రం, ఆచార్యఎన్జీరంగ వ్యవసాయ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో వాటర్‌షెడ్ పథకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు వాటర్‌షెడ్ పీడీ గంగాభవాని, విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, శాస్త్రవేత్త చందన, శశికళ, డాక్టర్ పేరుసాహెబ్ హాజరయ్యారు. మల్లీశ్వరి మాట్లాడుతూ రైతులు పంటమార్పిడి విధానాన్ని అవలంభించాలన్నారు. అలాగే పుట్టగొడుగుల పెంపకంపై యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. రైతులు ప్రభాకర్‌రెడ్డి, ధనుంజయవర్మ, బాలచంద్రారెడ్డి పాల్గొన్నారు.

జోరుగా జగనన్నే మా భవిష్యత్తు



పథకాలను వివరిస్తున్న నాయకులు

పలమనేరు: పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం జోరుగా సాగు తోంది. సచివాలయాల కన్వీనర్లు, పార్టీశ్రేణులు, గృహసారథులతో కలసి మంగళవారం ఇంటిటికీ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. ఐదు ప్రశ్నలకు అభిప్రాయాలు సేకరించారు. కౌన్సిలర్లు కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసులతో టీడీపీ నేతల వాగ్వాదం



ఎస్‌ఐ సుబ్బారెడ్డితో వాగ్వాదం చేస్తున్న టీడీపీ నాయకులు

పలమనేరు: పట్టణంలోని మెయిన్ రోడ్డుపై మంగళవారం అనుమతి లేకుండా నిరసన తెలిపేందుకు వచ్చిన టీడీపీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీనిపై ఆగ్రహించిన వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఎస్‌ఐ సుబ్బారెడ్డి, సిబ్బంది సైతం తోసుకుంటూ వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. జరిగిన సంఘటనపై వీడియో చిత్రీకరించిన పోలీసులు అడ్డుకున్న వారి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం.

నాడు-నేడు పనులు వేగవంతం



పనులను పరిశీలిస్తున్న కృష్ణమూర్తి

పలమనేరు: బైరెడ్డిపల్లెలో నాడు–నేడు మనబడి పనులను వేగవంతం చేయాలని విద్యాశాఖాధికారులకు వైఎస్సార్‌సీపీ కార్యదర్శి, రాజంపేట పరిశీలకుడు మొగసాల కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం అక్కడ జరుగుతున్న పనులను ఆయన అధికారులతో కలసి పరిశీలించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.

రేపు గడప గడపకు ..

పెద్దపంజాణి: మండలంలోని అమ్మరాజుపల్లె పంచాయతీలో ఈనెల 27వ తేదీ, బొమ్మరాజుపల్లెలో 28వ తేదీ ఎమ్మెల్యే వెంకటేగౌడ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీపీ రెడ్డెప్ప, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాగా రెడ్డి తెలిపారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

30న వాసవీ జయంతి

రామకుప్పం: మండలంలోని ఆనిగానూరు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఈనెల 30న శ్రీవాసవీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. ఉదయం యమునా పూజ, ఆర్యవైశ్య కన్యకలచే గంగా కలశం ఊరేగింపు, కలశస్థాపన, మధ్యాహ్నం శాంతి హోమాలు, మహా మంగళ హారతి పూజలు, తీర్థప్రసాదాల వినియోగం ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

నాగదేవతలకు విశేష పూజలు



పూజల్లో పాల్గొన్న భక్తులు

పెద్దపంజాణి: రాయలపేట గ్రామంలోని నాగదేవతల విగ్రహాలకు మంగళవారం ప్రత్యేక పూజలు జరిగాయి. అభిషేకం అనంతరం నాగదేవతలను విశేషంగా అలంకరించి పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బెంగళూరులో నివాసం ఉంటున్న భోజనాల రంగయ్య శెట్టి కుమారుడు కృష్ణమూర్తి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. తీర్థప్రసాదాలు అందజేశారు.

పనిదినాలు పెరగాలి



సదుం: నివేదికలను వెల్లడిస్తున్న సిబ్బంది



కూలీలకు మజ్జిగ పంపిణీ చేస్తున్న ఎంపీపీ

సదుం: నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఉపాధిహామీ పథకంలో మూడు నెలల్లో కూలీల పనిదినాలు పెంచాలని పీడీ గంగాభవాని సూచించారు. ఎంపీడీఓ కార్యాలయంలో 16, 17వ ఉపాధి సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పండ్లతోటల పెంపకానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చెరువులకు వచ్చే ఫీడర్ చానళ్లు, కాలువలు చేపట్టాలని తెలిపారు. 2021–22, 2022–23 ఆర్థిక సంవత్సరాల్లో మండలంలోని 18 పంచాయతీల పరిధిలో రూ.29.04 కోట్ల వ్యయంతో చేపట్టిన 1,534 పనులను సామాజిక తనిఖీ బృందం ఈనెల 1 నుంచి 13 వరకు పరిశీలించింది. దీనిక సంబంధించిన నివేదికలను సీఆర్పీలు సమావేశంలో వెల్లడించారు. అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. మస్టర్ల నమోదులో పొరపాట్లను పీడీ గుర్తించి రూ.500 జరిమానా విధించారు. డీవీఓ భాగ్యలక్ష్మి, అంబుడ్స్ పర్స న్ పద్మజ, ఎంపీపీ ఎల్లప్ప, ఎంపీడీఓ వరప్రసాద్, ఎస్ఆర్పీ రామారావు, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ నిధులపై సామాజిక తనిఖీ

పుంగనూరు: పట్టణంలోని ట్రావెలర్స్ బంగ్లాలో ఉపాధిహామీ పథకంపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మంగళవారం ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో పీడీ గంగాభవాని, డీఈఓ భాగ్యలక్ష్మి, అంబుడ్స్ పర్సన్ పద్మజ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేమ్ బోర్డుల ఏర్పాటు చేయకపోవడంతో రూ.87 వేలు రికవరీ చేయాలని ఆదేశాలు జారీచేశారు. ఇందుకుగాను రూ.5 వేలు జరిమానా విధించారు.

కూలీల సంఖ్య పెంచాలి

పులిచెర్ల(కల్లూరు): ఉపాధి హామీపథకంలో కూలీల సంఖ్యపెంచాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి తెలిపారు. మండలంలోని రాజులపల్లె పంచాయతీలో మంగళవారం ఉపాధిలో జరుగుతున్న సప్లై చానల్ పనులను ఆయన పరిశీలించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ పనికల్పించాలన్నారు. అనంతరం కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎంపీడీఓ సుగుణమ్మ, ఏపీఓ సౌకతఅలీ, ఈసీ క్రిష్ణ, సర్పంచ్ కిష్టయ్య, శ్రీధర్, టీఏలు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగంపై అవగాహన ఉండాలి



డిజిటల్ స్క్రీన్ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఎస్ఈ కృష్ణారెడ్డి, శశిధర్

పుంగనూరు: విద్యుత్ వినియోగంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని జేఎండీ కల్యాణ మండపంలో ప్రజలకు విద్యుత్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, ఈఈ విజయన్, డీఈఈ రవికుమార్ హాజరయ్యారు. విద్యుత్ వినియోగం, ఉపయోగం, ఖర్చు తదితర అంశాలపై డిజిటల్ స్కీన్‌ద్వారా ఎనర్జీ అడిటర్ శశిధర్‌తో కలిసి వివరించారు. సమావేశంలో ఏఈలు ధనుంజయమూర్తి, వెంకట్రమణ, రాజశేఖర్, రైతులు చంద్రారెడ్డి యాదవ్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నాగభూషణంరెడ్డి, నంజుండప్ప పాల్గొన్నారు.

గంగమ్మకు ఘనంగా సంప్రోక్షణ



ఊరేగింపుగా వస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, మహిళలు

పలమనేరు: పట్టణంలో వచ్చేనెల 4న ప్రారంభం కానున్న గంగ జాతరను పురస్కరించుకుని మంగళవారం అమ్మవారికి పసుపునీళ్ల సంప్రోక్షణ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయం వద్దనున్న గంగరాతికి మహిళలు పూజలు చేపట్టి అనంతరం గంగమ్మ ఆలయం వరకు పసుపు నీళ్ల బిందెలను తలపై ఉంచుకుని ఊరేగింపుగా వచ్చారు. ఆలయం వద్ద ఉన్న గంగమ్మ శిరస్సు పీఠానికి పసుపునీటితో సంప్రోక్షణ చేశారు. అనంతరం సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పవిత్ర, ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావని, ఆలయ చైర్మెన్ నరేష్, కమిటీ సభ్యులు, పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజమే లక్ష్యం



పలమనేరు : వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ



కుప్పం రూరల్ : ఎన్ కొత్తపల్లెలో ర్యాలీ



గంగవరం : పత్తికొండలో..



రామకుప్పం: విజలాపురంలో ర్యాలీ



సోమలలో..



రొంపిచెర్లలో ఆరోగ్య సిబ్బంది ర్యాలీ

పలమనేరు: మలేరియా రహిత సమాజమే లక్ష్యమని ప్రభుత్వ వైద్యాధికారి మాధవి పేర్కొన్నారు. ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వాస్పత్రి సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ జరిగింది. వైద్యాధికారి మాట్లాడుతూ మలేరియా వ్యాధికి కారణమైన దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమ తెరలను వినియోగించుకోవాలన్నారు. వారానికోసారి డ్రైడేను పాటించాలని సూచించారు. సబ్‌యూనిట్ అధికారి జైశంకర్, ఆరోగ్య సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.కొత్తపల్లెలో..

కుప్పంరూరల్: ఎన్.కొత్తపల్లి ఆరోగ్యం కేంద్రం వైద్య సిబ్బంది గ్రామంలో విద్యార్థులతో కలసి ర్యాలీ నిర్వహించారు. మలేరియా నివారణ జాగ్రత్తలను వివరించారు. వైద్యాధికారి సుభాష్, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు ఉన్నారు.

గంగవరం మండలంలో..

గంగవరం: గంగవరం, పత్తికొండ పీహెచ్‌సీల ఆధ్వర్యంలో వైద్యాధికారులు శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఆరోగ్య సిబ్బందితో కలిసి వ్యాధి నివారణపై పీహెచ్‌సీల పరిధిలోని గ్రామాల్లో అవగాహన కల్పించారు.

అవగాహన అవసరం

రామకుప్పం: మండలంలోని విజలాపురం పీహెచ్‌సీ పరిధిలో వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తం ఉండాలి

సోమల: మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యాధికారి జయసింహ తెలిపారు. మండల కేంద్రంలో ఆశావర్కర్లతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఉప్పరపల్లె, కందూరు పిహెచ్‌సీల పరిధిలో వైద్యాధికారులు విజయలక్ష్మి, రమ్యశ్రీ ఆధ్వర్యంలో ర్యాలీలు జరిగాయి. సీహెచ్ఓ అమరనాథ, పర్యవేక్షులు చిన్నప్ప, రహీమా, ఏఎన్ఎం గీత, ఎంపీహెచ్ఓలు రేణుక, రోజా పాల్గొన్నారు.

రాయలపేటలో..

పెద్దపంజాణి: రాయలపేట పీహెచ్‌సీ వైద్యాధికారి నిరంజన్ కుమార్, సిబ్బంది మంగళవారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్లు మధు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

చెరుకువారిపల్లె పరిధిలో..

సదుం: మండలంలోని చెరుకువారిపల్లె పీహెచ్‌సీ పరిధిలో వైద్యాధికారి గిరీషా ఆధ్వర్యంలో అవగాహనర్యాలీలు జరిగాయి. తాటిగుంటపాలెంలో వైద్యాధికారి మాట్లాడుతూ దోమ కాటుతో వచ్చే వ్యాధులు, నివారణ పద్ధతులను వివరించారు. హెల్త్ సూర్‌వైజర్లు ఉదయభాస్కర్, నీలకంఠ పాల్గొన్నారు.

పులిచెర్ల(కల్లూరు): కల్లూరులో వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ జానకీరావు తెలిపారు. వైద్యాధికారులు కుముదవల్లీ, విద్యాసాగర్, శారద, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అవగాహన అవసరం

రొంపిచెర్ల: పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి, సీహెచ్‌వో కాంతమ్మ, పీహెచ్ఎన్ పార్వతమ్మ, పంకజ, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



పెద్దపంజాణి : అవగాహన ర్యాలీ



సదుం: ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది



కల్లూరులో ర్యాలీ